# గ్లోబల్ ఎడ్యుకేషన్ యాక్సెస్ లక్ష్యం

**హైదరాబాద్, ఆగష్టు09(కెరటం ప్రతినిధి)**

ప్రతి విద్యార్థికి గ్లోబల్ ఎడ్యుకేషన్ యాక్సెస్ ఉండాలన్నదే మా లక్ష్యమని డుయోలింగో ఇంగ్లీష్ టెస్ట్ మార్కెటింగ్ హెడ్ తారా కపూర్ తెలిపారు. డుయోలింగో ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని లీ మెరిడియన్ హెూటల్లో అబ్రాడ్ స్టడీ ఫెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తారా కపూర్ మాట్లాడుతూ డ్యులింగో ఇంగ్లీష్ టెస్ట్‌కు భారత దేశం అతిపెద్ద మార్కెట్‌గా నిలుస్తుంద న్నారు. డ్యుయోలింగో ఇంగ్లీష్ టెస్ట్ (డీఈటీ) పరీక్ష రాసే వారిలో హైదరాబాద్‌లో అధికంగా ఉన్నారన్నారు. ఇది అంతర్జాతీయ విద్యకు, ముఖ్యంగా యూఎస్‌కు బలమైన డిమాండ్‌ను ప్రతిబింబిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ అవకాశాలను అన్‌లాక్ చేయడానికి ఆంగ్ల భాష శక్తిని నమ్ముతున్నామని చెప్పారు. ఈ ఈవెంట్ విద్యార్థులను మార్గనిర్దేశం చేయడానికి రూపొందించబడిందని తెలిపారు. ఏ కల కూడా పెద్దది కాదన్నారు. విద్యార్థుల నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రపంచ విద్యా ఆకాంక్షలను సాధించడంలో మద్దతు ఇవ్వాలన్న మా మిషన్‌ను ఇది బలోపేతం చేస్తుందన్నారు. ఆత్మవిశ్వాసంతో అంతర్జాతీయ వేదికపైకి అడుగుపెట్టి కలలను సాకారం చేసుకునేలా చేయూత ఇవ్వడం మా లక్ష్యమన్నారు. ఈ అబ్రాడ్ స్టడీ ఫెస్ట్ ఈవెంట్‌కు తెలుగు చలన చిత్ర పరిశ్రమ నటుడు అడివి శేష్, దర్శకుడు శైలేష్ కొలను హాజరయ్యారు. ఈ సందర్భంగా అడివి శేష్ మాట్లాడుతూ శాన్ ఫ్రాన్సిస్కో స్టేట్ యూనివర్శిటీలో విద్యార్థిగా తన అనుభవాలను వివరించారు. ఇప్పుడు యూఎస్‌కి వెళ్లాల్సి వస్తే డ్యుయోలింగో ఇంగ్లీష్ టెస్ట్‌లో పాల్గొనడానికి ఇష్టపడతానన్నారు.





ఈ సందర్భంగా దర్శకుడు శైలేష్ కొలను మాట్లాడుతూ ఆస్ట్రేలియాలోని న్యూ సౌత్ వేల్స్ విశ్వవిద్యాలయంలో చదివానన్నారు. తనకు పరిశోధనలపై ఆసక్తి ఉందని, ప్రభుత్వం తన సామర్థ్యాన్ని స్పాన్సర్ చేయడానికి సిద్ధంగా ఉన్నందున తన ఉన్నత విద్య కోసం ఆస్ట్రేలియాను ఎంచుకున్నానని తెలిపారు. భారతీయ విశ్వవిద్యాలయంలో సైన్స్ చదివిన మొదటి దృష్టి లోపం ఉన్న విద్యార్థిగా అవతరించిన శ్రీకాంత్ బొల్లాకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. బొల్లాంట్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు అయిన శ్రీకాంత్ ఎంఐటీలోని స్లోన్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో మేనేజ్‌మెంట్ సైన్స్‌లో మొదటి దృష్టి లోపం ఉన్న విద్యార్థి కూడా.. శ్రీకాంత్ అభిప్రాయాలు చెప్తూ నాకు కంటిచూపు లేకపోవచ్చు, కానీ నాకు దృష్టిలోపం లేదన్నారు. మరింత మంది విద్యార్థులు విదేశాలలో చదువుకోవాలని కోరారు. బోల్ల స్ఫూర్తిదాయకమైన కథాంశంతో రాజ్‌కుమార్‌రావు ఇటీవల రూపొందించిన చిత్రం 'శ్రీకాంత్'.

అంతర్జాతీయ విద్యార్థుల కోసం డిజిటల్ ఫస్ట్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ప్రావీణ్యత పరీక్షలో గ్లోబల్ అగ్రగామిగా ఉన్న డ్యుయోలింగో ఇంగ్లీష్ టెస్ట్ (డీఈటీ)కి 800 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరు విదేశాలలో విద్యను అభ్యసించేందుకు కోర్సులను గుర్తించడం, దరఖాస్తులను సిద్ధం చేయడం, విదేశాలలో నివసించడానికి ఆర్థిక ప్రణాళికలు పొందారు. అంతర్జాతీయ కెరీర్ అవకాశాలు, అకడమిక్ సాధనలను అన్వేషించడానికి ఒక సమగ్ర వేదికను అందించింది. ప్రఖ్యాత ఫైనాన్స్, సోషల్ ఇంపాక్ట్ ఇన్‌ఫ్లుయెన్సర్‌లు శశాంక్, ముద్రాద్, ధైర్య, సుధాకరన్ నేతృత్వంలోని ప్యానెల్ చర్చలు, వర్క్‌షాప్‌లు జరిగాయి.






## మంథన్ స్కూల్లో గ్లోబల్ యూనివర్శిటీ ఫెస్టివల్

**- వందకు పైగా విశ్వవిద్యాలయాలు రాక**

**హైదరాబాద్, ఆగష్టు09(కెరటం ప్రతినిధి)**

విద్యార్థుల భవిష్యత్తు ఆకాంక్షలకు మార్గనిర్దేశం చేయడమే లక్ష్యంగా మంథన్ స్కూల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని స్కూల్ ఆవరణలో గ్లోబల్ యూనివర్శిటీ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ ఫెస్టివల్‌కు ప్రపంచంలో ఉన్న వందకు పైగా యూనివర్సిటీలు హాజరయ్యాయి. భారతదేశం, యూఎస్, యూకే, కెనడా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా నుంచి విశ్వవిద్యాలయాలు పాల్గొన్నాయి. ఈ ఫెస్టివల్ ఉన్నత పాఠశాల తల్లిదండ్రులు, విద్యార్థులను విశేషంగా ఆకర్షించింది. తల్లిదండ్రులు టేబుల్ ఫెయిర్‌లో విశ్వవిద్యాలయ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ ఫెస్టివల్ నా ఉన్నత విద్య కోసం ఏ స్ట్రీమ్‌ను ఎంచుకోవాలి?, ఏ కళాశాలలు సరిపోతాయన్న విషయంలో చాలా స్పష్టమైన విజన్ ఏర్పడిందని మంథన్ విద్యార్థి తెలిపారు. 12వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాల ఈ ప్రయత్నాన్ని అభినందించారు. నా బిడ్డను చేర్చుకోవాలని ఆశిస్తున్న అనేక విశ్వవిద్యాలయాల నుంచి ప్రతినిధులను కలిసే అవకాశం నాకు లభించింది. ఇప్పుడు మరింత సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోగలనన్నారు. మంథన్ కాలేజ్, కెరీర్ కౌన్సెలర్ ఫైరీనా సిద్ధిఖీ మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రముఖ విశ్వవిద్యాలయాల మధ్య ఇంటరాక్షన్ జరిగిందన్నారు. ఇది విద్యార్థులకు, తల్లిదండ్రులకు తమ పిల్లల ఉన్నత విద్య విషయంపై తగిన నిర్ణయం తీసుకునేందుకు అవకాశం ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా మంథన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ యూనివర్శిటీ ఫెస్టివల్‌కు హాజరైన విశ్వవిద్యాలయ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. మా పాఠశాలలో ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల ప్రతినిధులు ఉండటం గౌరవంగా ఉందన్నారు. చాలా మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ ఈవెంట్‌కు హాజరు కావడం సంతోషంగా ఉందని తెలిపారు.



**బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే**

## ప్రజలనుంచి తగిన గుర్తింపు

**కొత్తగూడెం, ఆగష్టు09(కెరటం ప్రతినిధి)**

ప్రజా ప్రతినిధిగా భాధ్యతను అప్పగించిన ప్రజలకు నిస్వార్థంగా, రాజకీయకు అతీతంగా సేవలందించినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిషత్ పాలకవర్గం వీడ్కోలు సభ సాయిరాం ఫంక్షన్ హాల్లో, సుజాతనగర్ మండల పరిషత్ వీడ్కోలు సభ సుజాతనగర్లోని రైతువేదికలో శుక్రవారం జరిగింది. కార్యక్రమాలకు కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలు అప్పగించిన భాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించామని సంతృప్తితో పదవి విరమణ పొందినప్పుడే ప్రజలు మరో సారి సేవచేసే అవకాశాన్ని కల్పిస్తారనే విషయాన్ని మరవొద్దన్నారు. సుజాతనగర్ మండల సమగ్రాభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళుతున్నానని, ఇప్పటికే వివిధ గ్రాంటులు, పథకాలతో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర ప్రజా మౌలిక వసతుల కల్పించామని, ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మండల అభివృద్ధికోసం చేస్తున్న కృషికి ప్రజా పరిషత్ పాలక మండలి సంపూర్ణంగా సహకరించిందని తెలిపారు. పదవి విరమణ పొందిన స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజా క్షేత్రంలో ఉంటూ తమ సేవలను కొనసాగించి మండలాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడివోలు చలపతిరావు, బానోత్ భారతి, తహసీల్దార్ ప్రసాద్, ఎంపివోలు శ్రీనివాస్, భూక్యా శ్రీను, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వివిధ శాఖల అధికారులు శివలాల్, వెంకటస్వామి, రఘు, మాజీ ప్రజా ప్రతినిధులు, వసంత, బిందు చౌహన్, సోనా, భూక్యా పద్మావతి, నూనావత్ గోవిందు, కుంజా రాంబాబు, కొమరం లలిత, బాతుల మానస, భద్రమ్మ, భద్రం, శిరీష, తదితర ఎంపిటిసిలు, స్థానికులు భూక్యా దస్రు, జక్కుల రాములు, రాజశేఖర్, కుమారి హన్మంతరావు, శాపావట్ రవి, జర్పుల ఉపేందర్, బోడ రాములు, జర్పుల శ్రీను, ధర్మారావు, బాలు లక్ష్మీనారాయణ, దండు నాగేశ్వర్ రావు, మండే చంటి, కొమారి కృష్ణ, హనుమంతు, హత్తిరమ్, హరి, భద్రు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.